వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు: జనసేన ఎమ్మెల్యే

నానాజీపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!

☛ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

☛కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి లిఖితపూర్వక ఫిర్యాదు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అత్యంత అసభ్యకర, అవమానకర, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (అలియాస్ నానాజీ)పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన కర్నూలు నాల్గవ పట్టణ (ఫోర్త్ టౌన్) పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు.

వ్యక్తిగత దూషణలు.. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు! ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, జూన్ 21న నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే పంతం నానాజీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ పరుష పదజాలంతో వ్యక్తిగత దూషణలకు దిగారని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసమే ఇటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో (సోషల్ మీడియా) ఉద్దేశపూర్వకంగా, విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో ఉద్రిక్తతలు పెంచేందుకు కుట్ర పన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం:

బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సమాజంలో శత్రుత్వాన్ని, అశాంతిని రేకెత్తించేలా మాట్లాడటం దుర్మార్గమని కాటసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు రాష్ట్ర శాంతిభద్రతలకు తీవ్ర భంగం కలిగించే ప్రమాదం ఉందన్నారు. భారతీయ న్యాయ సంహిత (దీచీూ), 2023 నిబంధనల ప్రకారం సదరు ఎమ్మెల్యేతో పాటు, ఆ వివాదాస్పద వీడియోలను మరియు పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై కూడా తక్షణమే ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదు చేయాలని, సమగ్ర విచారణ జరిపి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని పోలీసులను గట్టిగా డిమాండ్ చేశారు.

భారీగా తరలివచ్చిన శ్రేణులు:

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కాటసానికి మద్దతుగా నిలిచారు.

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

- ఉదయం 9:30 గంటల నుండి అర్జీల స్వీకరణ

- జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాట్లు

- అర్జీల స్థితిని తెలుసుకునేందుకు '1100' కాల్ సెంటర్‌ను సంప్రదించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 29వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రమైన కర్నూలు కలెక్టరేట్ సముదాయంలోని సునయన ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా వినతులు, అర్జీలను స్వీకరించనున్నట్లు శనివారం ఆమె పేర్కొన్నారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ లభ్యత:

జిల్లా కేంద్రానికే పరిమితం కాకుండా, సుదూర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు (వీ=ూ ఆఫీసులు), రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు (=ణూ ఆఫీసులు), మరియు అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ఒకే సమయంలో ఈ 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, తమకు దగ్గరలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

'1100' నంబర్ లేదా ఆన్‌లైన్ ద్వారా అర్జీల స్థితి పరిశీలన:

సమర్పించిన దరఖాస్తులు ఏ దశలో ఉన్నాయి? తమ సమస్య పరిష్కారమైందా లేదా? అనే పూర్తి సమాచారాన్ని అర్జీదారులు ఇంట్లోనే ఉండి సులభంగా తెలుసుకోవచ్చని కలెక్టర్ వివరించారు. ఇందుకోసం ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి వివరాలు కనుక్కోవచ్చని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, అర్జీదారులు నేరుగా వీవవఎశీఝఎ.ఝజూ.స్త్రశీఙ.అఅ అనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సదుపాయం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆ ప్రకటనలో వెల్లడించారు.

బైక్ ప్రమాదంలో టీడీపీ కార్యకర్త కుమారుడి మృతి.. మార్చురీ వద్ద పరామర్శించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి!

● మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతి తెలిపిన నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు ● మురళి భౌతికకాయానికి ఘన నివాళి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) క్రియాశీల కార్యకర్త రామాంజనేయులు కుమారుడు మురళి (25) బైకు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ ఘోర ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే), టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులకు ఓదార్పు:

ప్రమాద సమాచారం అందిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి.. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) మార్చురీ హౌస్ వద్దకు చేరుకున్నారు. అక్కడ మృతుడి తండ్రి రామాంజనేయులు, ఇతర కుటుంబ సభ్యులను ఆమె ప్రత్యక్షంగా కలిసి ఓదార్చారు. అండగా ఉంటామని భరోసా ఇస్తూ వారికి ధైర్యం చెప్పారు. కరడుగట్టిన కార్యకర్త కుటుంబంలో యువకుడు ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం పట్ల ఆమె ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

భౌతికకాయానికి నివాళులు:

అనంతరం మార్చురీ వద్ద ఉంచిన మురళి భౌతికకాయాన్ని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సందర్శించి, పూలమాల వేసి అశ్రునయనాల మధ్య ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, బ్రాహ్మణపల్లి గ్రామస్థులు మరియు మృతుడి స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. యువకుడి మృతితో ఓర్వకల్లు మండలంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సహించేది లేదు. ఆర్ఎస్పీ కమ్యూనిస్టు పార్టీ.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లాలోని గ్రామాల్లోని నంద్యాల

పట్టణంలోని విత్తన విక్రయదారులు నకిలీ విత్తనములో వడ్లు, పత్తి గింజలు, మొక్కజొన్న, మిరప, సిడుజొన్న మొదలగు రైతులకు అందజేసి విత్తనములు నాణ్యతగా ఉండాలని ఏమి పొరపాటు జరిగిన సహించేది లేదని ఆర్ఎస్పి నంద్యాల జిల్లా కార్యదర్శి అప్ప పోగు సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఎన్నోసార్లు రైతులు మోసపోతున్నారని వడ్ల రూపంలో గాని లేక మిరప విత్తనాలను గాని పత్తి గింజల్లో గాని సంవత్సరానికి ఏదో ఒక చోట నంద్యాల జిల్లాలో రైతులు 200 నుండి 300 వరకు నంద్యాల జిల్లాలో నకిలీ విత్తనంలో మోసపోతున్నారు అని వారు హెచ్చరించారు. వాటిని అరికట్టే వారు అగ్రికల్చర్ నంద్యాల జిల్లా ఏడి తక్షణమే చొరవ తీసుకొని నకిలీ విత్తనములు లేకుండా చేసే బాధ్యత అగ్రికల్చర్ ఏవో జిల్లాలో ఉన్న ఏవోలతో మాట్లాడి ఏ మండలంలో అయినా నకిలీ విత్తనములు నీళ్ల మందులు అడుగు మందులు విపరీతంగా అమ్మకుండా చేయాలని ఆర్ఎస్పి రెబలేషన్ పార్టీ ఆర్ఎస్పి కమ్యూనిస్టు పార్టీ తెలపడం జరుగుతుంది. ఎక్కడైనా రైతులకు విత్తనములు పొరపాట్లు జరిగిన లేదా నకిలీ నీల మందులు విపరీతంగా అమ్ముతున్నారు. వాటిని కూడా అరికట్టాలి అదేవిధంగా అడుగు మందులు విపరీతంగా రేట్లు పెంచి అగ్రికల్చర్ మండలంలో ఉన్న రాజకీయ నాయకులకు బానిసయ్యి పక్కదారి పట్టించకుండా వాటిని అరికట్టాలని, లేని పక్షంలో అగ్రికల్చర్ నంద్యాల జిల్లా అధికారి ఏడి ఆఫీసును ముట్టడిస్తామని ఆర్ఎస్పీ రేవ్యులేషన్స్ సోషలిస్టు పార్టీ తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ భాష, కరీం భాష, మౌలా, షేక్ ఖాసిం పాల్గొనడం జరిగింది.